ఓటు వేసేటప్పుడు జాగ్రత్త.. | తహసీల్దార్ శివయ్య | 3



సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

బర్డ్‌ఫ్లూ బఫర్ జోన్‌లో...

# నిరంతర అప్రమత్తత అవసరం

- 35 గ్రామాల పరిధిలో కట్టుదిట్టమైన బయో సెక్యూరిటీ కీలకం
- 24x7 పాటు పర్యవేక్షణ, విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిండి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** గంపలగూడెం మండలంలోని అనుమల్లంకలో కోళ్ల మరణాలకు సంబంధించి బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో పది కిలోమీటర్ల పరిధిలోని 35 గ్రామాల్లో తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలను కొనసాగించాలని, సమన్వయ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. అనుమల్లంక ఘటన నేపథ్యంలో చేపడుతున్న నివారణ, నియంత్రణ చర్యలపై సమీక్షించేందుకు కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ (నిహ్షద్) నుంచి ఫిబ్రవరి 14న వచ్చిన ఫలితాల్లో హెచ్5ఎన్1 ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా వైరస్ పాజిటివ్ వచ్చినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. మిగతా 2లో




## నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు

# సహకరించాలి

- ఎన్టీఆర్ జిల్లాలో 78,063 మంది పట్టభద్రుల ఓటర్లు
- 11 అనుబంధ పోలింగ్ స్టేషన్లతో సహా మొత్తం 112 పోలింగ్ స్టేషన్లు
- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుచేస్తున్నాం
- ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నిక లను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం కలెక్టరే ట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ఎమ్మెల్సీ ఎన్నికలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించారు. జిల్లా పరిధిలో ఓటర్లు, పోలింగ్ స్టేషన్ లొకేషన్లు, ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు తదితరాలను రాజకీయ పార్టీల ప్రతి నిధులకు వివరించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో 78,063 మంది పట్టభద్రుల ఓటర్లు మిగతా 2లో...



## ఘనంగా లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ & స్పెషాలిటీ క్లినిక్స్ ప్రారంభోత్సవం

8

ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ..

## ఊరూరా కూటమి నేతలు ప్రచారం





వివరాలు 4లో

(మొదటిపేజీ తరువాయి)

### బర్డ్‌ఫ్లూ బఫర్ జోన్‌లో...

## నిరంతర అప్రమత్తత అవసరం

అప్పటికే యుద్ధప్రాతిపదికన భద్రతా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన కేంద్రం (0–1 కి.మీ.)తో పాటు అనుమల్లంకకు పది కిలోమీటర్ల పరిధిలోని బఫర్ జోన్‌లో నియంత్రణ చర్యలను పకడ్బందీగా కొనసాగించాలన్నారు. బఫర్ జోన్‌లో చికెన్, గుడ్ల దుకాణాలను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు మూసి ఉంచాలని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని.. శానిటైజేషన్‌కు స్ప్రేయర్లు, ఫాగర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని 116 కోళ్లఫారాల్లోనూ 24X7 నిరంతర పర్యవేక్షణతో పాటు బయో సెక్యూరిటీ చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి చర్యలోనూ నిర్దిష్ట స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను అనుసరించాలన్నారు. బర్డ్‌ఫ్లూపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బఫర్ జోన్‌లో ఫీవర్ సర్వేలను నిర్వహించాలని, అవసరమైతే నమూనాలను పరీక్షించాలని.. వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతంలో పక్షుల్లో అసహజ మరణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తం కావాలని అటవీ అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీపీవో పి.లావణ్య కుమారి, ఫారెస్ట్ రేంజ్ అధికారి పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

### నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ఉన్నారని, వీరిలో పురుషులు 45,425 మంది కాగా మహిళలు 32,625 మంది, టీజీ ఓటర్లు 13 మంది ఉన్నట్లు వివరించారు. 11 అనుబంధ పోలింగ్ స్టేషన్లతో సహా మొత్తం 112 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని వివరించారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని, మార్చి 8వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందన్నారు. అప్పటివరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉంటుందని, జిల్లావ్యాప్తంగా ఎంసీసీని పటిష్టంగా అమలుచేస్తున్నామన్నారు. శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే క్రమంలో కలెక్టరేట్‌లో 0866 – 2575822 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూం పనిచేస్తోందని.. ఉల్లంఘనలపై ఈ నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అభ్యర్థులు అనుమతుల మేరకు ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లకు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఎంసీసీ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, స్వీప్ నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు, పి.ఏసుదాస్ (ఐఎన్‌సీ), డీవీ కృష్ణ (సీపీఎం), వై.రామయ్య (టీడీపీ), కె.పరమేశ్వరరావు (ఏఏపీ), వై.ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), కె.తరుణ్ (బీజేపీ), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పోగొట్టుకున్న బంగారపు చైన్‌ను 24 గంటల్లోనే బాధితునికి అందజేసిన చిలకలపూడి పోలీసులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్లో ఆకునూరి కోటేశ్వరరావు అనే వ్యక్తి తన యొక్క బంగారు చైన్ పోగొట్టుకోవడం జరిగింది. దానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు అందుకున్న వెంటనే పోగొట్టుకున్న చైన్ ను చిలకలపూడి పోలీసులు కేవలం 24 గంటల్లోనే బాధితునికి అందజేశారు. ఆకునూరి కోటేశ్వరరావు తన యొక్క వ్యక్తిగత అవసర నిమిత్తం బయటకు రావడం జరిగింది. ఆ సమయంలో గాంధీనగర్ వద్ద తన యొక్క బంగారు చైన్ ను పోగొట్టుకున్నాడు. అది గమనించి వెంటనే చుట్టుపక్కల వెతికిన ఎక్కడా దొరకపోవడంతో చిలకలపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసు వారు ఆ చుట్టుపక్కల ఉన్న సిసి కెమెరాలు అన్నిటిని పరిశీలించి,చుట్టుపక్కల వారిని విచారించి పోగొట్టుకున్న చైన్ ను గుర్తించి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ బాధితునికి అందజేయడం జరిగింది. దొరకదు అనుకున్న తన చైన్ ను గుర్తించి అందజేసినందుకు బాధితులు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావుకి, బందరు డిఎస్పీ సిహెచ్ రాజాకి,చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీకి, హెడ్ కానిస్టేబుల్ మల్లికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# నిస్వార్థ పరమేశ్వరుని సేవకుడు కిషోర్



### కిషోర్ కనబడని రోజు భక్తులకు నిరుత్సాహమే

### ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు

**అమరావతి మేజర్ న్యూస్ :** అతని ముఖంలో చిరునవ్వు, అమాయకత్వం భక్తుల మనస్సు ఆకట్టుకునే వ్యక్తిత్వం, ప్రతి భక్తుడు తనను పలకరించే స్వభావం దేవాలయంలో భక్తుల విశ్వాసం అభిమానం చూరగొంటున్న వ్యక్తి అతను. అతని పేరు గౌరీ కృష్ణ కిషోర్. స్వస్థలం కాకినాడ. గత 20 ఏళ్ళుగా హైదరాబాదులో తల్లి దండ్రులు, సోదరునితో నివాసం ఉంటున్నాడు. అతనికి ధనకాంక్ష లేదు. ప్రతి భక్తునిచేత కిషోర్ అని పిలిపించుకునే వి.ఐ.పి. అతను. హైదరాబాదు నిజాంపేటలో వున్న శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం లో సోమవారం, ఆరుద్ర నక్షత్రం రోజున (మహా శివుని జన్మ నక్షత్రం), సాయిబాబా ఆలయంలో గురువారం, కనక దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం, శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో పునర్వసు నక్షత్రము (శ్రీరాముని జన్మ నక్షత్రం), మంగళవారం రోజున శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద కిషోర్ కనపడతాడు. ఆయన కనబడని రోజున భక్తులు కిషోర్ రాలేదా అని ప్రశ్నిస్తారు ! ఇది అందరికీ సాధ్యమా ? మనం ఎంతో ఎత్తు ఎదిగిన మనం ఇటువంటి వారి వ్యక్తిత్వం ముందు చాలా చిన్నవాళ్ళమే అనిపిస్తుంది. అతని వయస్సు దాదాపు 40 ఏళ్ళు వివాహం కాలేదు. అన్ని దేవాలయాలలో భక్తులకు కనిపిస్తాడు. తాను ఆధ్యాత్మికంగా చేయగలిగిన సేవ చేస్తాడు. నిస్వార్థంగా స్వామి వారికి అమ్మవారికి ప్రసాద వితరణ సేవలో పాల్గొంటూ భక్తులను ఆకట్టుకుంటాడు. ఇంకా చెప్పాలంటే దేవాలయంలో అర్చకులకు "అన్నదాన" సమయంలో ఆహార పదార్థాలు తీసుకుని వస్తాడు. కిషోర్ లేని రోజు అర్చకులు పదేపదే ఇతని నామ జపం చేస్తారు. ! ఎన్ని కోట్లు రూపాయలు విరాళాలు ఇచ్చినా, ఎన్ని దేవాలయాలు కట్టించినా వారి పేర్లు పూర్వీకుల గొప్పతనం వారి బంధువులే చెప్పుకోరు, అయితే "అన్నదానం" సమయంలో భక్తులు స్మరించే పేరు కిషోర్...అన్నదానం చేసే వారికన్నా భక్తుల సేవలో నిరంతరం కొనసాగుతున్న కిషోర్ చాల గొప్పవాడు కాదంటారా ? నిస్వార్థ పరమేశ్వరుని సేవకుడు కిషోర్ సంపూర్ణ ఆరోగ్యంతో వందేళ్ళు సంతోషంగా ఉండాలని భక్తులు మనసారా కోరుకుంటున్నారు.

### నిస్వార్థ ఆధ్యాత్మిక సేవకుడు కిషోర్‌ను సత్కరించిన ఎస్ ఎస్. ఆర్. ఆంజనేయులు



**అమరావతి మేజర్ న్యూస్ :** నిస్వార్థంగా పనిచేస్తూ భక్తుల మనస్సును దోచుకుంటున్న కిషోర్ ఆధ్యాత్మిక సేవలు తన మనస్సును కట్టిపడవేశాయని, అతన్ని సత్కరించడం మహాభాగ్యంగా భావిస్తున్నానని ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో సోమవారం సాయంత్రం పరమేశ్వరుని సేవకుడు కిషోర్ కు శాలువా కప్పి ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఆర్. మాట్లాడుతూ పెద్ద ప్రముఖులను సన్మానించడం, సత్కరించడం అందరూ సహజంగా చేసే పని అని అయితే తాను సామాన్య వ్యక్తికి సత్కారం చేయాలని సంకల్పించానని భగవంతుని ఆదేశంతో సేవకుడు కిషోర్ చేస్తున్న సేవలకు ప్రభావితుడయ్యానని ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ మాట్లాడుతూ గత 8 ఏళ్ళుగా ఆధ్యాత్మిక సేవలో కొనసాగుతున్న కిషోర్ చేస్తున్న సేవలు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం అర్చకులు రాజేశ్వర్, సత్యనారాయణ, స్వామి వారి సేవకులు శంకర మల్లిఖార్జున శర్మ, బ్రహ్మదేవర ఈశ్వర్, లోకేష్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

### రాష్ట్ర బిసి చైతన్య సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా రావులకోల్లు



**గుడివాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిసి చైత్యన్య సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా రావులకోల్లు వెంకటమల్లేశ్వరరావు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర బిసి చైతన్య సంక్షేమ సంఘం సమావేశంలో అధ్యక్షురాలుగా వేములపల్లి బేబీరాణి, ప్రధాన కార్యదర్శిగా రావులకోల్లు వెంకట మల్లేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా అగస్తి ఆదివిష్ణు, అధికార ప్రతినిధిగా షేక్ సయ్యద్, రాష్ట్ర నాయకులుగా వైనవరపు శేషుబాబు, బోయిన సోమశేఖర్, దొండపాటి వెంకట కృష్ణారావులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రతిపాధికన బిసిలకు రిజర్వేషన్ కల్పించాలన్నారు.

### సమస్యల సాధనకు అంగన్వాడీల నిరసన




**గుడివాడ మేజర్ న్యూస్ :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలు కనీస వేతనం అములు చేయాలని కోరుతునప్పుటికి వాటిని ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకోవడం లేదని అంగన్వాడీల ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శిలు వై.గీతా, టి.వాణిలు అవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక శిశు సంక్షేమ కార్యాలయం వద్ద అంగన్వాడీలకు వేతనాలు, గ్రాట్యుటి, మీని సెంటర్ ను మెయిన్ సెంటర్లగా మారుస్తూ జివో విడదల చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్గా మార్చాలని ఈ ప్రభుత్వానికి తెలియజేసిన పట్టించుకోవట్లేదన్నారు. ప్రధాని సరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో అంగనవాడి వర్కర్స్కి ఎలాంటి జీతభత్యాలు పెంచలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్తలు వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పోరాటాన్ని ఉధృతం చేస్తామాని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్సిపి రెడ్డి, అంగన్వాడీలు అమ్మాజీ, రమాదేవి, నిర్మలజ్యోతి, మేరీకుమారి, సుగుణ, వెంకటేశ్వరమ్మ, విజయలక్ష్మి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు..

### 10కె రన్లో త్రివేణి విద్యార్థి ప్రతిభ



**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీన ఎన్టీఆర్ స్టేడియంలో పర్వతనేని జగ న్మోహనరావు 20వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన 10కె రన్లో త్రివేణి విద్యార్థి కె.గౌతమ్ ఉత్తమ ప్రతిభ కన బరచి నగదు, మెడల్, సర్టిఫికె ట్ సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ నిమ్మగడ్డ శివశంకర్ తెలిపారు. సోమవారం స్థానిక త్రివేణి పాఠశాలలో ప్రతిభకనబర్చిన విద్యార్థిరి ఆయన అభినందిం చారు. ఈ క్రీడాలతో ఇతర పోటిలలో త్రివేణి విద్యార్థు ప్రథమ బహుమతులను సాధించండం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గౌతమను అభినందించారు.

### యలమర్రులో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం



**పెదపారుపూడి ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన జరగనున్న కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మండలంలోని యలమర్రు గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు నీలాయపాలెం విజయకుమార్ పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, జక్కా శ్రీనివాసరావు, చాట్ల రమేష్, శాసనసభ్యులు కుమార్ రాజా సోదరులు వర్ల చాణిక్య, వర్ల చైతన్య, మల్లవరపు జయపాల్ తదితరులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు వేసేటప్పుడు జాగ్రత్త



**గన్నవరం, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** విద్యాధికులు కూడా ఎమ్మెల్సీ ఓటు వేసే విషయంలో పొరపాట్లు చేస్తున్నారనీ, దీంతో చాలా ఓట్లు చెల్లకుండా పోతున్నాయని తహసిల్దార్ శివయ్య అన్నారు. అందువల్ల పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ చదువుకున్నవారు ఓటు వేయడంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం గన్నవరం మండలం కేసరపల్లి వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో ఎమ్మెల్సీ ఓట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శివయ్య మాట్లాడుతూ.. ఈ నెల 27న కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల, ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరుగుతుందన్నారు. బరిలో నిలిచే అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారనీ ఓటర్లు ఈసారైనా పక్కాగా వారి హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఒకటికి రెండు సార్లు ఓటు వేసే విషయంలో అవగాహనను పెంచుకోవాలన్నారు. తప్పులకు ఆస్కారం లేకుండా నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్య క్రమంలో ఓటేయాలన్నారు. అవగాహనతో వేద్దామిలా..అని చెబుతూ... బ్యాలెట్ పత్రంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చే ఊదా (వాయిలెట్) రంగు స్కెచ్ పెన్నుతోనే ఓటు వెయ్యాలన్నారు. ఇతర పెన్ను, పెన్సిల్లు ఉపయోగించొద్దు. టిక్ పెట్టడం, ఒకే అనే అక్షరాలు కూడా రాయకూడదని చెప్పారు. మొదటి ప్రాధాన్యం ఇవ్వదలచుకున్న అభ్యర్థి పేరుకు ఎదురుగా ఉన్న గడిలో 1 అంకెను వేయాలని సూచించారు. 1 అంకె వేయకుండా 2, 3, ఇతర సంఖ్యలను వేయకూడదన్నారు. కచ్చితంగా 1 అంకె ఎవరికైనా ఇవ్వాలన్నారు. అభ్యర్థుల్లో కచ్చితంగా 1 అంకె ఎవరికైనా వేయాలి మిగతా అభ్యర్థులకు వేయడమనేది ఓటరు ఇష్టం అన్నారు. 1 అంకె తరువాత మిగతా 2, 3, 4 ఇలా నచ్చిన అభ్యర్థికి అంకెలను వారి పేరు పక్కన గడిలో వేయాలని తెలిపారు. ఒక అభ్యర్థికి ఒక ప్రాధాన్య సంఖ్యను మాత్రమే ఇవ్వాలని ఒకే అంకెను ఇద్దరి ముగ్గురికి ఇవ్వొద్దు అని వివరించారు. భారతీయ అంకెలైన 1, 2, 3, 4, 5 లేదా రోమన్ అంకెలు వరుసగా నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యంగా వేయాలని అవగాహన కల్పించారు.ఆంగ్లంలో వన్ అని.. ఒకే అని ఇతర గుర్తులు, రాయకూడదనీ కేవలం అంకెలను రాయాలన్నారు. బ్యాలెట్లో పేరు, సంతకం ఇతర అక్షరాలు ఏవి రాసినా అవి చెల్లవన్నారు. కేవలం అంకెలు వేయాలన్నారు. అభ్యర్థి, పేరు, ఫొటో పక్కన ఉన్న గడి మధ్యలోనే అంకె వేయాలన్నారు. అభ్యర్థి పేరున్న పేరుపైన టిక్ చేయొద్దు అన్నారు. వరుస సంఖ్యపైన మార్క్ చేయొద్దు అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, ఎలక్షన్ డి.టీ కిషోర్ పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్ వీణం



**పెడన,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం ఆదేశానుసారం కృష్ణాజిల్లా శిష్టకరణం సంక్షేమ సంఘం నూతన కమిటీ కృష్ణాజిల్లా శిష్టకర్ణం సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వీణం. శ్రీనివాసును ఎన్నుకోవడం జరిగిందని,ప్రముఖ బీజేపీ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా శిష్టకరణం జిల్లా అధ్యక్షులు బలివాడ శివకుమార్ పట్నాయక్ తెలిపారు. ఈ మేరకు ఈ కార్యక్రమం బందర్ ఈశ్వర్ రెసిడెన్సి సభ వేదికపై ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ అక్కుమాహంతి రాజ అధ్యక్ష తన వహించారు. తొలుత గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించి ప్రారంభించారు. అంతేగాక ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వేణం సుబ్బారావు, కాగాపు విజయ్,శేఖర్ మహంతి, హేమ సుందర్, బుజ్జి పట్నాయక్, శివ,నరేంద్ర,సతీష్, విచ్చేశారు.ప్రధాన కార్యదర్శిగా బందారు లంక నాంచారయ్య, (తుమ్మలపాలెం)కోశాధికారిగా వేణుం స్వామి (పొట్లపాలెం), సలహాదారులు, గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం అధ్యక్షులు ఆధ్వర్యంలో అజెండాలోని అంశాలను, అందలి తీర్మానాలను,మినిట్స్ పుస్తకంలో పొందుపరచి అభివృద్ధి అంశాలను స్థానిక వివిధ ప్రాంతాల సమస్యల గురించి చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇటువంటి బరువు బాధ్యతలను అప్పగించినందువల్ల తమ కుల అభివృద్ధికి కాకుండా జిల్లాలో ఏ సమస్య పైన అయినా పోరాడతానని అన్నారు. అనంతరం తమ కుల పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ కుల బంధువులు పట్టణ సంఘ కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు (బీఎస్ఎన్ఎల్ ),ఏలూరి రమేష్, వీణం వేంకటేశ్వరరావు(బుజ్జి),వీణం వెంకటేశ్వర రావు (ఆర్టీఏ), బందారులంక మస్తాన్ రావు, రవి కుమార్,వెంకన్న,సోమయ్య,అయ్యప్ప, వీణం నాగేశ్వరరావు, అయ్యప్ప,పట్టిసపు పవన్ కళ్యాణ్,రౌతుల పైడిరాజు, ఈశ్వర్,, వివిధ ప్రాంతాల కుల బంధువులు పెద్దలు, పాల్గొని నూతన కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్యం

# మెరుగుపరచాలి

**గూడూరు, మేజర్ న్యూస్ :** దేశానికి పల్లెలు పట్టుకొమ్మ లాంటివని అటువంటి పల్లెలలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేలా అధికారులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారిని జె. అరుణ తెలిపారు. ఈ మేరకు గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపడితే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం తగ్గుతుందని అన్నారు. కార్యదర్శులు అందరూ కూడా పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్యదర్శులను ఆదేశించామన్నారు. అంతేగాక తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కలిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలి

**పామర్రు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు తమ తోడ్పాటు అందించాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తమ కుమార్తె ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆస్ట్రేలియా తీసుకు వెళ్లిన వర్ల దంపతులు అక్కడ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రవాస భారతీయులందరూ అభినందనీయులని పేర్కొంటూ, అందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రానున్న కాలంలో విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగు వ్యక్తి చంద్రబాబు నాయుడు అహర్నిశలు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగస్వామ్యం వహించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రవాస భారతీయులు రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని, దీన్ని మరింత ఉధృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఇంజనీరింగ్ పట్టభద్రుడు అయ్యాక ఆస్ట్రేలియాలో ఎంబిటి చదివి కొంతకాలం అక్కడ స్థిరపడినట్లు తెలిపారు. తమ కుమార్తె కూడా ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆస్ట్రేలియా రాగా కళాశాలలో చేర్పించేందుకు తాను కుటుంబ సమేతంగా విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు తొలుత విమానాశ్రయంలో తెలుగు అసోసియేషన్ తరపున పలువురు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆస్ట్రేలియా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో తన సతీమణి విశ్రమ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ తెలుగుదేశం పార్టీకి చెందిన వారంతా కలిసి వర్ల దంపతులను ఘనంగా సత్కరించారు.

## అమెజాన్, డీజీఎఫ్టీ భాగస్వామ్యం విస్తరణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ-కామర్స్ ఎగుమతులను వేగవంతం చేయడానికి అమెజాన్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్టీ) తమ భాగస్వామ్యాన్ని పొడిగించినట్లు ప్రకటించాయి. ఇది నవంబర్ 2023లో సంతకం చేసిన వారి ప్రారంభ అవగాహన ఒప్పందంపై నిర్మితమై ఉంటుంది. పునరుద్ధరించబడిన ఈ భాగస్వామ్యం భారతదేశం అంతటా ఎంఎస్ఎంఈలను ఈ-కామర్స్ ఎగుమతుల్లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు, వనరులతో సన్నద్ధం చేయడంపై దృష్టి పెడుతుంది. డీజీఎఫ్టీ అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ సంతోష్ సారంగి, అమెజాన్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ చేతన్ కృష్ణస్వామి, అమెజాన్ ఇండియా గ్లోబల్ ట్రేడ్ డైరెక్టర్ భూపేన్ వాకంకర్ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించారు.

## అంగన్వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిరసన తెలియజేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఐ సి డి ఎస్ సిడిపిఓ కి అందజేశారు సోమవారము సిడి పిఓ కార్యాలయం ముందు నిరసన తెలియజేసారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందం జీవోను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగనివాడిలకు వేతనాలు పెంచాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని అంగనవాడిల కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని గాడ్ డ్యూటీ అమలు చేయాలని పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని మెసేజ్ చార్జీలు పెంచి ఉచితంగా గ్యాస్ సరఫరా చేసి వేతనంతో కూడిన మెడికల్ లీవు కనీసం మూడు నెలలు ఇవ్వాలని ప్రీ స్కూల్ చేయాలని ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలన్నారు గతవైసీపీ ప్రభుత్వ హయాంలో 42 రోజుల పాటు సమ్మె చేస్తే అనేక రకాలుగా ఇబ్బందికి గురి చేసిన జగన్మోహన్ రెడ్డికి పట్టిన గతి గుర్తుచేసుకోవాలన్నారు అంగన్వాడీల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో టీడీపీకి మళ్ళీ అదే గతి పడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ యూనియన్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి గెలుపుకై జనసేన ఆత్మీయ సమావేశం



**పామర్రు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్:** కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా కూటమి తరఫున పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విజయవాడలోని శేష సాయి కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో పామర్రు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పలువురు జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి నియోజకవర్గంలోని పరిస్థితుల గూర్చి నరేష్ వివరించారు. కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి గెలుపు కోసం నియోజకవర్గంలో తాము చేపట్టిన కార్యక్రమాలను ఆయనకు తెలియజేయడంతో పాటు తప్పనిసరిగా పామర్రు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీని సాధిస్తామని నాదెండ్లకు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ ను నరేష్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ ఊరూరా కూటమి నేతలు ప్రచారం



## యువతను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కాగిత

**పెడన, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూటమి ప్రభుత్వ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాదును భారీ మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటి ప్రచారంలో గ్రాడ్యుయేషన్ ఓటర్లను కోరారు. ఈ మేరకు మండల పరిధి కాకర్లమూడి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత ఓటర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసన మండలికి పంపాలని పట్టభద్రుల ఓటర్లను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ వర్ల కుటుంబ సభ్యుల ప్రచారం



**తోట్లవల్లూరు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలికి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారని ఆయనను గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు తోట్లవల్లూరు మండలంలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు కుమార్ రాజా కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు కలిసి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులను కలిసి రాజేంద్రప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా సోదరుడు వర్ల చాణిక్య, ఆయన సోదరి భర్త మల్లవరపు జయపాల్, బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాంబాబు, చాట్ల రమేష్‌లతోపాటు స్థానికంగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మాంటిస్సోరి, టౌన్ హై స్కూల్ తదితర విద్యాసంస్థలకు ఎమ్మెల్యే వెళ్లి ప్రథమ ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఆలపాటి రాజా గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ పట్టభద్రులకు గెలుపు ఆవశ్యకతను వివరించారు. ప్రచారంలో గుడివాడ పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు నూకాలమ్మ, టీడీపీ నాయకులు అడుసుమిల్లి శ్రీధర్, మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి, టౌన్ హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం



**పమిడిముక్కల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజవర్గ శాస నసభ్యులు వర్ల కుమార్ రాజా, నాయి బ్రాహ్మణ రాష్ట్ర సాధికార సమితి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి డైరెక్టర్ వైద్య శాంతారావు ల ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి అంకిస్తూ విజయాన్ని కాంక్షిస్తూ బొమ్మలు మొక్కల మండలంలో పమిడిముక్కల మండలంలో సోమవారం విస్తృతంగా ప్రచార నిర్వహించారు. మండల పరిధిలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి మోడీ ప్రాధాన్యత ఓటును ఆలపాటికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని నరేంద్ర, గ్రామ ఉపాధ్యక్షులు ఇమడా బత్తుల వెంకటేశ్వరరావు, అంజి, బోలెం లక్ష్మీనారాయణ, ఇంటూరి రమేష్, గురువిందపల్లి శ్రీను, కృష్ణాజిల్లా నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు ఆముదాలపల్లి గోపాలకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం లాంఛనమే..

### ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం (నిడమానూరు), ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ నిడమానూరు నారాయణ కళాశాలలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ శాసనమండలిలో సీనియర్ నాయకుడు రాజేంద్ర ప్రసాద్ సేవలు అవసరమన్నారు. బ్యాలెట్ పేపర్‌లో 1 వ నెంబర్ వేసి అఖండ విజయాన్ని చేకూర్చా లని కోరారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తన గెలుపు కూటమి గెలుపు అని అన్నారు. మంచి ప్రభుత్వానికి మరో సారి ఓటర్లు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు హరిబాబు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, గన్నవరం నియోజకవర్గ బీజేపీ పార్టీ అధ్యక్షులు ఫణి కుమార్,రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, టీడీపీ నాయకులు, విజయవాడ రూరల్ మండల అధ్యక్షులు గోడ్డళ్ళ చిన్న రామారావు, గూడవల్లి నరసింహారావు, బండి వెంకట్రావు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటిని అత్యంత మెజారిటీతో గెలిపిద్దాం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:** పట్టణంలో సోమవారం నాడు కూటమి నేతలు, మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యంతో కలిసి అధికారులను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలంటూ ఓట్లను అభ్యర్థించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైనది అధికారం చేపట్టిన 8 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకమైన ధన్యవాదములు. అభివృద్ధి జరగాలన్న సంక్షేమ ఫలాలు సామాన్య ప్రజానీకానికి అందాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. ఈనెల 27వ తారీఖున జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును 1వ ప్రాధాన్యత ఓటుగా వేయవలసినదిగా కోరారు.

## కూటమి అభ్యర్థికే బ్రాహ్మణ సామాజిక వర్గ మద్దతు

### తేదేపా నేత, మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య



**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్ ఎల్సీ కూటమి అబ్యర్థికి తమ సామాజిక వర్గం మద్దతు ఉంటుందని మాజీ బ్రాహ్మణ కార్పరేషన్ చైర్మన్ వేమూరి అనంద సూర్య ప్రకటించారు. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద సూర్య మాట్లాడుతూ విద్యాధికుడు మాజి మంత్రి కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను ఎమ్ ఎల్ సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్య ఓటు వేసి ప్రతి ఒక్కరూ ఆయన గెలుపుకు దోహదపడాలని మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ గార్లపాటి విజయకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారణాసి దుర్గా సారధి, అందుకూరి శ్రీమన్నారాయణ, రాచూరి విజయలక్ష్మి,నందిరాజు ప్రకాష్, కల్పన, రాజ హనుమంతరావు, పెండ్యాల సుబ్బారావు,వల్లి,భమిడిపాటి కుమార్ శర్మ పలువురు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాను గెలిపించాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజాను గెలిపించాలని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిమార్ విజ్ఞప్తి చేశారు. టీడీపీ నియో జకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, యువనేత మండలి వెంకట్రా మ్‌తో కలిసి సోమవారం సాయంత్రం చల్లపల్లి మండలం మంగళాపురంలో కూటమి అధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలు అందచేశారు. ఆలపాటి రాజాకు మొదటి ప్రాధా న్యత ఓటువేసి అఖండ విజయాన్ని అందించాల్సిందిగా కోరారు. చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్కుమార్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటే శ్వరరావు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, రావెళ్ల విజయ కుమార్, పరుచూరి కమలాకరరావు, పైడిపాముల స్వప్న, బోలెం నాగమణి, సూదాని నందగోపాల్, బొందలపాటి వీరబాబు, తూము కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డిఏ కూటమి అభ్యర్థి ఆలపాటికే మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**వత్సవాయి,ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్స్‌తో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య ) పాల్గొని ఆలపాటి రాజా ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మల్లెల గాంధీ, గ్రామ సర్పంచ్ మల్లెల శివ ప్రసాద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సత్తి బేతోలు, ఇందుగుపల్లి ఎంపీటీసీ, క్లస్టర్ చావా నాగేశ్వరరావు, కట్టా దశరథరావు,చుక్కపల్లి నాగేశ్వరరావు, కందిమల్ల రమేష్ చౌదరి, చింతల శ్రీనివాసరావు, గుడేటి వెంకటనారాయణ, యంద్రాతి బాబురావు, మొల సత్యనారాయణ, గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు

## గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కోసం ఆలపాటిని గెలిపించాలి

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీరామ రాజగోపాల్ కోరారు. సోమవారం మండలం కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్థానిక నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య ఉపాధ్యాయులకు ఎన్నికల కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కర్ల వెంకటనారాయణ, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, కొత్తపల్లి సతీష్, చుంచు రమేష్, ముండ్లపాటి ప్రసాద్ (మాస్టారు), నల్లమోలు శివరామకృష్ణ ప్రసాద్, మాదినేని విక్రం, ముండ్లపాటి రాము, గుగులోతు రమేష్, గుండేటి సుధారాణి, పొట్టపింజర రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజా ఎన్నిక లాంఛన ప్రాయమే : బండి రామకృష్ణ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈరోజు విజయవాడలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనో హర్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకుల సమావేశంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ పార్ల మెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త బండి రామకృష్ణ పాల్గొని ప్రసంగిం చారు. రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 27నజరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో ఆలపాటి రాజా ఘన విజయం సాధిస్తారని మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని జనసేన పార్టీ నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ నాయకులు, నియోజకవర్గ, మండల,పట్టణ, జనసేన నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించామని టీడీపీ బిజెపి శ్రేణుల సమన్వయంతో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో అత్యధిక మెజార్టీని కూటమి అభ్యర్థి, ఆలపాటి రాజాకు అందిస్తామని రాజా విజయం లాంచనప్రాయమేనని బండి రామకృష్ణ విజయవాడలో జరిగిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు.

# మాలలంతా ఎస్సీ వర్గీకరణను అడ్డుకుందాం





**రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకుందాం**

**మనువాద రాజకీయ కుట్రను తిప్పికొడదాం**

**ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్**

**వర్గీకరణతో అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు**

**మాల మహానాడు అధ్యక్షుడు పంతగాని రమేష్**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మాలల పోరాటం ఎప్పటికైనా రాజ్యాధికారం సాధించి తీరుతుందనే దురుద్దేశంతో మాల మాదిగలను విభజించే ఎస్సీ వర్గీకరణ కుట్రకు నేటి మనువాద రాజకీయ పక్షాలు తెరలేపాయని ఉద్యమసూరీడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. జైభీమ్ జైమాల అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ మండలంలోని వివిధ గ్రామాల నుండి ట్రాక్టర్లు, బైక్ లు, కార్లపై వందలాదిగా మాలలు తరలివచ్చి గుడ్లవల్లేరు లోని నెహ్రూనగర్ అంబేద్కర్ గ్రౌండ్స్ లో భీమాకోరేగావ్ విజయోత్సవం జరిపారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు అతిథులు పూలమాలలు వేసారు. మాలల సమైక్య నాయకుడు కోటే రామ్ నాథ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథి మారుమూడి విక్టర్ ప్రసాద్ మా మాలల చైతన్యం ఎస్సీ వర్గీకరణను అడ్డుకుని తీరుతుందన్నారు. మరో ముఖ్య అతిథి పోరాట యోధుడు, రాష్ట్ర మాలమ హానాడు అధ్యక్షులు పంతగాని రమేష్ మాట్లాడుతూ అణచివేయబడ్డ కులాల న్నింటికీ పెద్దన్న పాత్ర పోషిస్తున్న మాల బిడ్డలకు చదువులు, ఉద్యోగాలు దూరంచేసే దు(దూ)రాలోచనే ఎస్సీ వర్గీకరణంటూ రాజకీయ పక్షాలపై మండిపడ్డారు. అలాగే 15 శాతం వున్న ఎస్సీ రిజర్వేషన్లను 1-7-6-1 గా విభజించడమంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడవడమే నన్నారు. ఒకప్పుడు బడులకు రాకుండా అడ్డుకున్నప్పుడు, అంబేద్కర్ పోరాటం, రాజ్యాంగం వల్ల చదువు, ఉద్యోగాలు సాధించాం. మనం ఓట్లువేసి గెలిపించిన పార్టీలన్నీ ఏకమై వర్గీకరణకు అనుకూలమై మన మాలబిడ్డల భవిష్యత్తుకు ప్రమాదం తలపెడుతున్నాయన్నారు. రాజ్యంగాన్ని, రిజర్వేషన్లు కాపాడుకోడానికి గుడ్లవల్లేరు నుండి ఆరంభమై రాష్ట్రంలోని మాలలంతా భీమాకోరేగావ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పంతగాని రమేష్ కోరారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పెగ్గెం ప్రసాదరావు మాలలంతా ఐక్యతతో ఉద్యమిద్దాం వర్గీకరణను అడ్డుకుందామని, అంబేద్కర్ ఆశయసాధనకు అంకితమవుదామ ని పిలుపునిచ్చారు. బామ్ సెఫ్ రాష్ట్ర కేడర్, న్యాయవాది పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోని 28 రాష్ట్రల్లో 26 రాష్ట్రాలు వర్గీకరణకు వ్యతిరేకిస్తున్నాయని, 341 ఆర్టికల్ ప్రకారం పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం తెలపాల్సివున్నా, కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మాత్రమే ఆర్ఎస్ఎస్ మనువాదాన్ని అమలుచేయడానికి భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ఎస్సీ వర్గీకరణను తెస్తున్నాయన్నారు. న్యాయవాది ఎం.రాజశేఖర్, మాల ఉద్యమకర్తలు జార్జ్ ముల్లర్, అన్వేష్, బామ్ సెఫ్ కేడర్ కోండ్రు శ్రీనివాస్ మాలజాతికి ప్రమాదం వచ్చిందని మాలజాతి పౌరుషం ప్రదర్శిద్దామన్నారు. మాలల సాహితీవేత్త ఎం సుబ్రమణ్యం ప్రత్యేక గీతాలు ఆలపించి ఉద్యమ పంథాను, చైతన్యాన్ని రగిలించారు. అనంతరం సభకు సహకరించిన జక్కుల నెలబాలుడు, దాసి లక్ష్మణరావు లను ప్రత్యేకరీతిలో సత్కరించారు. సభా నిర్వాహకులు మాల నాయకులు గోట్రు నాగబాబు, గూడవల్లి దినేష్, దోమతోటి గోపి, కొనాల ప్రసాద్, దమ్ము శోభనాద్రి, మామిడిపల్లి రవి, వీరాబత్తిన గాబ్రియేలు, పండుబాబు, వనాబత్తిన శ్రీనివాస్, గోపి, రాజ్ కుమార్, బొడ్డు యేసుపాదం తదితరులు, మండలంలోని వివిధ గ్రామాల మాల సమైక్య కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

## శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే కాగిత



**గూడూరు,మేజర్ న్యూస్ :** ఇటీవలపాము కాటుకి గురి అయి బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోసినవారి పాలెం మాజీ సర్పంచ్ గూడూరు మండల ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల శ్రీనివాసరావు ని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పరామర్శించామన్నారు. ఈ మేరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన్ను పరామర్శించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ శ్రీనివాస రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నామన్నారు. పాము కాటుకి గురైన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాసరావుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. దీంతో శ్రీనివాసరావుకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ముక్తేశ్వర స్వామి వారి కళ్యాణ ఏర్పాట్లపై నేడు సమీక్ష సమావేశం

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని ముక్త్యాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భవాని ముక్తేశ్వర స్వామి వారి, చెన్నకేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లపై నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాణా అధకారి కే సురేష్ తెలిపారు. ముక్త్యాల గ్రామములో పావన కృష్ణానది తీరమున వేంచేసియున్న శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానము, శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానములో మహా శివరాత్రి-2025 సందర్భంగా ది.23-02-2025 నుండి 03-03-2025 వరకు జరుపు శివరాత్రి ఉత్సవములలో భాగంగా ది.26-02-2025 శివ రాత్రి రోజు నిర్వహించు శ్రీ స్వామి వారి కళ్యాణమునకు విచ్చేయు భక్తులకు కల్పించవలసిన సౌకర్యములు, చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించుట జరుగుతుందని తెలిపారు. కావున వివిధ శాఖల ప్రభుత్వాధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సురేష్ కోరారు.

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది



**వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే**

**పామర్రు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని, ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని మాజీ శాసనసభ్యులు, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పామర్రు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి ఆరాతీశారు. ఆచరణ సాధ్యం కాని మోసపూరిత హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడం లేదన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం మోసం చేసిన విధానాన్ని ప్రజలకు వివరించి ప్రజల తరపున వారి సమస్యల పరిష్కారానికి నిలబడాలని, అవస రం అయితే సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని దానిపై సత్వరం స్పందించి తగువిధంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు.

## శివరాం యూత్ ఆధ్వర్యంలో వీరమ్మ తల్లి తిరునాళ్లకు తరలి వెళ్ళిన భక్తులు



**తోట్లవల్లూరు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం యూత్ ఆధ్వర్యంలో ఉయ్యూరులో జరుగుతున్న వీరమ్మ తల్లి తిరుణాళ్ళకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గొర్రె పొట్టేళ్ళతో ఏర్పాటు చేసిన బండిపై ప్రభను ఊరేగిస్తూ డప్పు వాయిద్యాలు, బాణాసంచా మోత, నడుమ యువత చిందులు వేస్తూ పెనమకూరు, కనకవల్లి గరికపర్రు, కుమ్మమూరు గ్రామాల మీదుగా ఉయ్యూరు తరలి వెళ్లి అమ్మవారికి మొక్కలను తీర్చుకున్నారు. ముందుగా శివరాం గ్రామస్తులు ఏర్పాటుచేసిన ప్రభ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మదర్ థెరిస్సా విశిష్ట సేవ జాతీయ పురస్కారం అందుకోవడం నా బాధ్యతను పెంచింది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మదర్ థెరిస్సా విశిష్ట సేవ జాతీయ పురస్కారం అందుకోవడం నా బాధ్యతను మరింత పెంచిందని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ సర్పంచ్ గా దాసరి విజయ్ కుమార్ ప్రకృతి వైపరీత్యాల సమయంలో చేపట్టిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా మదర్ థెరిస్సా విశిష్ట సేవ జాతీయ పురస్కారం అందుకోవడం జరిగిందన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాదు లోని సారస్వత పరిషత్ విశ్వ ఆర్ట్స్ ఆధ్వర్యంలో భారతీయ కళావైభవ్ 2025 ఉభయ రాష్ట్రాల ఎంబీసీ అధ్యక్షులు, ఆల్ ఇండియా నాని సేవాదళ్ చైర్మన్ డాక్టర్ ఆకుమళ్ళ నాని చేతుల మీదుగా మదర్ థెరిస్సా విశిష్ట సేవ జాతీయ పురస్కారం ఆదివారం రాత్రి అందుకోవడం జరిగిందన్నారు. మదర్ థెరిస్సా విశిష్ట సేవా జాతీయ పురస్కారం అవార్డు అందుకోవడం నాకు ఎంతో ఆనందంగా సంతోషంగా, గర్వంగా ఉందని దీనితోపాటు నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. విశ్వ ఆర్ట్స్ భారతీయ కళా వైభవం 2025 వారికి, డాక్టర్ ఆకుమళ్ళ నాని కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో హైకోర్ట్ జడ్జి మధుసూదన్, డాక్టర్ వీరబోగ వసంత రాయులు, డాక్టర్ జె ఎం రాజేంద్ర, లైన్స్ స్మార్ట్ నేత డాక్టర్ బిక్కునాథ్,డాక్టర్ మోస్ అలీ ఖాన్, డాక్టర్ మాదాల నాగూర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారని వివరించారు.

## ప్రసన్నాంజనేయ స్వామికి వెండి కిరీటం బహుకరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక వంతెన సెంటర్లో కొలువై ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఆలయంలో స్వామివారికి రూ.70వేల విలువ గల వెండి కిరీటాన్ని బహుకరించారు. అవనిగడ్డ కు చెందిన సింహాద్రి భావనారాయణ రాజ్యలక్ష్మి దంపతుల కుమారుడు సాహితీచంద్రలు సోమవారము 70 వేల విలువగల వెండి కిరీటాన్ని ఆలయ కమిటీకి అందజేశారు.తొలుత ఆంజనేయ స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బడే దానా రావు, గంగు దేవరాజు, వడ్డీ రవీంద్ర లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన నాయకులపై చర్యలు తీసుకోండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి ఎం.రామారావుపై ఆ మండల టీడీపీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు చేసిన దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేయాలన్న ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం విజయవాడలో ఫెడరేషన్ ఎన్టీఆ ర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు, జర్నలిస్టు నాయకులు కలెక్టర్ జి. లక్ష్మీశని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా జర్నలి స్టులపై దాడులు తగ్గడం లేదన్నారు. మంచీ చెడుల విశ్లేషణలతో నిబద్దతతో వార్తలు రాసే జర్నలిస్టులపై కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న దా డుల్ని నివారించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, ఏపీఎంపీఏ నగర ఉపాధ్యక్షులు ప్రశాంత్, ఫెడరేషన్ జిల్లా నాయకులు వి.హరినారాయణ రాజు, చొప్పా రాఘవేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులపాటు ఆధార్ స్పెషల్ క్యాంపులు

**కంచికచర్ల ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** జడ్.పి.హెచ్. స్కూల్ కంచికచర్ల, శ్రీ అక్షర పబ్లిక్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ పరిటాల, జడ్పీహెచ్ఎస్ గని ఆత్కూరు, ఎంపీపీ చెవిటికల్లు స్కూల్స్లో ది: 18.02. 2025 వ తేదీ నుండి ది:21.02.2025 తేదీ వరకు నాలుగు రోజులు ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించబడతాయని ఎండిఓ తెలిపారు.ఈ ఆధార్ క్యాంపు ల వద్ద కొత్తగా ఆధార్ కార్డు నమోదు,5 సంవత్సరాలు దాటిన పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ ఆధార్ కార్డు పొంది పది సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు డాక్యుమెంట్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలని మరి అడ్రస్ మార్పులు చేర్పులు ఈ పైన తెలిపిన సర్వీసులు చేయడం జరుగుతుందని తెలిపారు. కంచికచర్ల మండల పరిధిలో ఉన్న ప్రజలందరూ ఈ ఆధార్ మొబైల్ క్యాంపులు ఉపయోగించు కోవలసినదిగా ఆమె తెలిపారు.



## స్నేహితుడికి ఆర్థిక సహాయం

### 1994 టెన్త్ క్లాస్ ఎంజీహెచ్ హైస్కూల్ విద్యార్థులు

**నందిగామ, మేజర్ న్యూస్:** పట్టణంలో మైలవరపు అరవిందు 45 సం.లు అతనికి భార్యా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఊబకాయంతో బాగా ఒళ్ళు పెరిగిపోవడంతో కాళ్లల్లో చెడు ద్రవం చేరి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమై డాక్టర్ల దగ్గర చూపించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బం దులతో గురవుతున్న ఇతనిని 1994- 95 వ సంవత్సరంలో మహాత్మా గాంధీ హరి జన హై స్కూల్ నందిగామలో కలిసి చదువుకున్న విద్యార్థుల్లో ఒకరు. తమ తో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యం విషయం మొత్తం తన తోటి స్నేహితులకు చెప్పి విచారించి స్నేహితులంతా ఒక్కటై 35, 000 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని సోమవారం ఉదయం అందజే శారు. అనంతరం అరవింద్ మాట్లాడుతూ ఊహించని విధంగా 1994 లో పదవ తరగతి వరకు చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఇప్పటికీ నన్ను గుర్తుపె ట్టుకుని నా ఆరోగ్యం తెలుసుకుని స్నేహం అంటే ఇలా ఉంటదని ఊహిం చని నాకు హాస్పిటల్‌లో చూపించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతు న్న విషయాన్ని తెలుసుకొని ఇంటికి వచ్చి నాకు ధైర్యం చెప్పి మేమున్నా మంటూ నా కుటుంబ సభ్యులకి అండగా ఉండి ఆర్థిక సహాయాన్ని అందిం చినందుకు నేను మర్చిపోయిన పదవ తరగతిలో కలిసి చదువుకు న్నందుకు ఇప్పటికీ నన్ను గుర్తు పెట్టుకొని నాకు చేసిన ఈ ఆర్థిక సహాయా న్ని 94 - 95 టెన్త్ క్లాస్ బ్యాచ్కు పేరుపేరునా అందరికీ కృతజ్ఞతలు తెలిపా డు. అనం తరం టెన్త్ క్లాస్ బ్యాచ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం నాయ కులు పారేప ల్లి సాయిబాబు ఆధ్వర్యంలో చేసిన ఆర్థిక సహాయం చాలా పెద్ద సహాయం అని సాయిబాబుకు, వాసవి ఆరోగ్య సేవ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని దుండగులు ప్రధానోపాధ్యాయునీ ఇంటికి నిప్పు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** గుర్తు తెలియని దుండగులు సి బి సి ఎన్ సి ప్రధానోపాధ్యాయుని గా పని చేస్తున్న కె సాల్మన్ రాజు ఇంటికి నిప్పంటించడంతో ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిన సంఘటన మండల పరిధిలోని ఘంటసాల పాలెం శివారులోని చాట్రగడ్డ వాని గూడెంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ప్రధానోపాధ్యాయులు అందించిన వివరాల మేరకు నేను గత 32 సంవత్సరాలుగా ఈ స్కూల్లో ప్రధానోపాధ్యాయులకు పనిచేస్తున్నానని వారం అంతా ఇంటి దగ్గర ఉండి శనివారం రాత్రి విజయవాడకు పిల్లల దగ్గరికి వెళ్ళతానని ఆ సమయంలో గుర్తు తెలియని కొందరు ఆకతాయులు నా ఇంటికి నిప్పు అంటించారని తెలిపారు. ఆ ఇంట్లో సుమారు రూ1,00,000 లక్ష ఆస్తి నష్టం వాటిల్లినట్టు ఆయన తెలిపారు. నామీద కక్షపూరితతో ఇలా నిప్పంటించారని, నన్ను చంపాలని చేస్తున్నారని ఆవేదన చెందారు. మా ఇంటికి నిప్పు అంటించిన వారు ఎవరో నాకు తెలుసని కక్షపూరితంగా చేశారని వారిపై కేసు పెడతానని పోలీసులు వారిపై విచారణ జరపాలని తెలిపారు. అనంతరం చుట్టుపక్కల వాళ్ళు ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పటం జరిగింది. గ్రామ పెద్దలు ధోనే వెంకటేశ్వరరావు, పంచాయతీ ఈవో బి అర్జున్ రావు, వీఆర్వో వెంకటేశ్వర్రావు, ఆర్ ఐ కె శ్రీనివాస్ పంచాయతీ సిబ్బంది తదితరులు పరిశీలించి పై అధికారులకు నివేదిక పంపించారు

## విలేఖరి పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న మాల్యాడ రామారావు పై ఆ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏ వెంకట పేట గ్రామానికి చెందిన గుల్ల వేణు గోపాల నాయుడు దాడికి పాల్పడమే కాకుండా, ఆ విలేకరి చంపేస్తానని, బ్రతక నీయ్యాన్నని, భయబ్రాంతులకు గురి చేసిన నాయుడుని వెంటనే అరెస్టు చేసి, అతనిపై చట్టపరమైన చర్యలు చేపట్టవలసినదిగా ఆగిరిపల్లి మండల ప్రెస్ క్లబ్ తరపున సోమవారం స్థానిక తహసీల్దారు పిఎన్వివి ప్రసాద్ ను కోరుతూ,ఒక అర్జీ విన్నపం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండలప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ విద్యార్థి కోసం ప్రపంచ దేశాలు ఎదురు చూస్తున్నాయి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక శేషాద్రి గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్ పై మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జె.ఎన్.టి.యు.కె. కాకినాడ ఉపకులపతి డా"కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ విచ్చేసి విద్యార్థులకు ఉన్నత స్థాయి లో క్లిష్టతరమైన ఇంజనీరింగ్ విద్యను సునాయాసంగా అభ్యసించుటకు కావ లసిన వనరులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, క్రమశిక్షణ తదితర అంశములు పై క్షుణ్ణంగా ప్రసంగించారు. ప్రస్తుతం యావత్తు ప్రపంచం సహజ సిద్ధంగా భారతీయ విద్యార్థికి ఉన్న ఆంగ్ల, గణిత నైపుణ్యాలు, ప్రవర్తనా నియమావళిని అనుసరించి వారి స్థాయిలకు తగినట్టు ఆయా దేశాల్లో ఉద్యోగ నియామకాలు కల్పించుటకు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. బట్టీ పట్టడం వల్ల చదువు కుంటు పడుతుందనీ, అర్ధం చేసుకుని చదవడం ద్వారా విశ్వ జ్ఞాన సముపార్జన జరుగుతుందని హితవు పలికారు. ఇంజనీరింగ్ విద్య విభిన్న కోణాల విస్తారమైన ఉన్నత విజ్ఞాన నిధి అనీ, దానిని పొందేందుకు ఎంతో నైపుణ్యం కావాలని, అందు కు తగినట్లు సాధన చేయాలనీ ఉద్బోధ చేశారు. ఇంజనీరు సమాజానికి వెన్నెముక వంటి వాడని, కావున ఇంజనీరింగ్ విద్యార్థికి భావ, ప్రవర్తనా నైపుణ్యాలు కలిగియుండాలన్నారు. మొదటి సంవత్సరం నుండే ప్రతీ విషయంపై దృష్టి నిల్పి అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయ శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. డా"కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ తన దైన శైలిలో చలోక్తులు, హాస్యపూరిత సంభాషణలతో ప్రతీ అంశము పై చక్కటి ఉదాహరణలతో విద్యార్థులను అలరించఢమే కాక ఆనందింపజేశారు. విద్యార్థులలో జ్ఞానం నిక్షిప్తమైన ఖనిజం లాంటిదని, సాధన చేసే కొలదీ జ్ఞానం పెరుగుతూ ఉంటుందని, ఈ వయస్సులో పొగత్రాగడం, మద్యం సేవించడం, మాదక ద్రవ్యాలను తీసుకోవడం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ, మన శత్రువు మన అలవాట్లు రూపంలోనే ఉండి జీవితాలను నాశనం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు పరస్పరం ప్రశంసించారు కోవడం, ప్రశాంతంగా ఉండటం ఉన్నత సోపానానికి మార్గమని అన్నారు. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరాలంటే ప్రతీ విద్యార్థికి శీల సంపద ముఖ్యమనీ, శీల నిర్మాణం విద్యాలయాలలో నిర్మితం అవుతుందనీ, అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చరిత్ర లో ఎందరో ప్రముఖులను, శాస్త్రవేత్తలను, రాజకీయ నాయకులను, క్రీడాకారులను, పారిశ్రామిక వేత్తలను, విద్యావేత్తలను, మరెందరినో గుర్తు చేస్తూ, ప్లాటో, పికాసో వంటి యాప్ లను ఉపయోగించడం ద్వారా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు నాంది కాగలదని అభిప్రాయపడ్డారు. మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపకులపతి డా" కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ బహుమతులను అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్వై.సి.హెచ్. శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, యాజమాన్యం సలహాదారులు డా"పి. రవీంద్ర బాబు ఉపకులపతి డా"కె.వి.ఎస్.జె. మురళీకృష్ణ ను జ్ఞాపిక,దుశ్శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, యాజమాన్య సలహాదారులు, డైరెక్టర్ ఎం. కామరాజు, బి.ఎస్., హెచ్. విభాగాధిపతి డాక్టర్ ఎస్.సురేష్, డాక్టర్ వి.నవీన్ కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటికీ అమలు కానీ ఎం.ఎస్ నెంబర్ 38 జీవో.. ఇంకెన్నాళ్లీ నిరీక్షణ...

### పలు ఆలయాల్లో కార్య నిర్వహణ శాఖ అధికారులు పోస్టులు ఇన్చార్జిలతో కాలాన్ని వెల్లదిస్తుంది

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నేటికీ అమలు కానీ ఎం.ఎస నెంబర్ 38 జీవో,దేవాదాయ ధర్మాదాయ శాఖ, దేవాలయ ఆలయాలపై సీత కన్నేసింది. ఏళ్ల తరబడి పలు ఆలయాల్లో కార్య నిర్వహణ శాఖ అధికారులు పోస్టులు ఇన్చార్జిలతో కాలాన్ని వెల్లదిస్తుంది. ఫలితంగా ఆయా ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలు కూడా నోచుకోని దుస్థితి జిల్లాలోని ఆలయాల్లో నెలకొంది. కృష్ణాజిల్లాలో దాదాపు 30 ఆలయాలలో దేవదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన ఆలయ కార్యనిర్వాహణ అధికారి పోస్టులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నాయి. గ్రేడ్ వన్ లో 3, గ్రేడ్ 2 లో 6, గ్రేడ్ 3లో 22 ఈవో పోస్టులు ఇన్చార్జిలతో ఏళ్ల తరబడి కాలాన్ని వెళ్ళదీస్తున్నారు.అయితే మిగిలిన అన్ని జిల్లాలతో పోల్చుకుంటే కేవలం కృష్ణ జిల్లాలో మాత్రం 1/4 వంతు భాగం ఇంకా ఖాళీగా ఉన్నాయి. అందువలన కొట్లాది రూపాయలు ఆదాయం కలిగిన దేవాలయాలకు సైతం ఇన్చార్జిలతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. దీని ప్రభావం వలన కుంభకోణాలు ఈ మధ్యకాలంలో ఉన్నతాధికారుల తనిఖీల్లోని నివేదికలో బట్టబయలైంది. అవినీతి అధికారులపై నేటి వరకు చర్యలు శూన్యం. ఇందులో మరొక దౌర్భాగకరమైన విషయం ఏమిటంటే జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో పనిచేస్తున్న మేనేజర్లు సైతం లక్షల్లో ఆదాయం కలిగి సంస్థలను, దేవాలయాలను ధారధత్తం చేయడం సోచనీయం. కొంతమంది కార్యనిర్వహణ అధికారులు అయితే రెండేసి జిల్లాల్లో అదనపు బాధ్యతలు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రాజకీయ చైతన్యవంతులు కలిగిన కృష్ణాజిల్లాలో జిల్లాకు చెందిన మంత్రులు, ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రముఖ రాజకీయ నాయకులు జిల్లా సమావేశాల్లో శాఖ పరమైన సమస్యలు నిర్వహించి ప్రజలకు అతి ముఖ్యమైన శాఖ పై పలుమార్లు సమీక్షలు జరిపి తప్పులను సరిదిద్దుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. అమలు కానీ ఎంఎస్ జీవో నెంబర్ 38. ప్రస్తుత ప్రభుత్వం ద్వారా ఒకటి, రెండు, మూడు తరగతులు కార్యనిర్వాహణాధికారులు నియమాకలలో పలు మార్పులు చేస్తూ రెవెన్యూ ఎండోమెంట్స్ శాఖ జీవో నెంబర్ 38 ని విడుదల చేసింది.కానీ ఈ ప్రభుత్వ ఉత్తర్వులను దేవాదాయ శాఖ కార్య కార్యాలయ అధికారులు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఆలయాల విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నారు. అసలు ఈ ఉత్తర్వులలో 3వ తరగతి కార్యనిర్వ హణాధికారులు ఖాళీల్లో 50% శాతం ఏపిపిఎస్సీ ద్వారా డైరెక్ట్ కోటాలో నిరుద్యోగులను నియమించాలి. 50 శాతంలో 40 శాతంలో దేవాలయంలో, ధార్మిక సంస్థలు ముందు పని చేయుటకు సిబ్బంది 10 శాతం దేవాదాయ శాఖ ప్రధాన లక్ష్యం. ఇప్పటికైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.....జిల్లా జడ్జి అరుణ సారిక.




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంలో అలక్ష్యం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని కృష్ణా జిల్లా జడ్జి అరుణ సారిక అన్నారు.స్థానిక వలంద పాలెం లో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని అరుణ సారిక ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీరితో బాటు బీసీ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వి.రామకృష్ణయ్య కూడా పాల్గొని వసతి గృహంలో భోజన శాల, వంటగది, పరిసరాలను విస్తృతంగా పరిశీలించారు.వంట చేసే సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచి చూసి, విద్యార్థులను భోజనం ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. తాము తరుచూ తనిఖీల్లో పాల్గొంటామని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో జిల్లా జడ్జి అరుణ సారిక మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలాగా కృషి చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్షణ న్యాయం పొందాలని తెలిపారు. ఎవరికీ ఏ కష్టం వచ్చినా, వెంటనే న్యాయ సహాయం పొందాలని, న్యాయ సహాయం పట్ల విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్య ద్వారా వికాసం పెంపొందుతుందని, విద్యార్థులు ఉన్నత పదవులు అధిరోహించవచ్చని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలనే సంకల్పంతో కృషిచేసి విజయతీరాలు చేరాలని అరుణ సారిక విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలు నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. బి.సి.న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య మాట్లాడుతూ పేదలకు తక్షణం న్యాయమందేలాగా న్యాయ విజ్ఞాన సదస్సులు దోహదపడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రామకృష్ణయ్య ఉద్బోదించారు. న్యాయ విజ్ఞాన సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ఈ సదస్సుల గూర్చి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ అండ్ డిఫెన్స్ అధికారి చీలి ముసలయ్య, వసతి గృహ సంక్షేమ అధికారిణి షేక్ జహరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు నష్టం కలిగించే జీవో ఎమ్.ఎస్.నెం.8ని రద్దు చేయాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆటో కార్మికులకు నష్టం కలిగిస్తూ ఆటో షోరూం ఓనర్లకు లాభాలు చేకూర్చే విధంగా ప్రభుత్వం ఈ నెల 13న జారీ చేసిన జీవో ఎమ్.ఎస్.నెం.8ని రద్దు చేయాలని కోరుతూ ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ట్రాన్స్పోర్ట్ అధికార్లకు టీసీ ఆఫీసులో, డీటీసీ ఆఫీసులో మెమోరాండాలు అందించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీకి, సెంట్రల్ నియోజక వర్గం శాసన సభ్యులు బొండా ఉమాకి కూడా వినతి పత్రాలు అందించినట్లు ఐఎఫ్టీయూ యూనియన్ గౌరవధ్యక్షులు దాది శ్రీనివాసరావు సోమవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవధ్యక్షులు దాది శ్రీనివాసరావు మాట్లాడుతూ 2002 నాటి 8600ల సీలింగ్ జీవోను, 2015 నాటి ఐదు మండలాల 4500 ఆటోలకు విజయవాడ లోకి పర్మిషన్ ఇస్తూ ఇచ్చిన జీవో ను రద్దు చేస్తూ ఫ్రీ జోన్ చేసినట్లు చెపుతూనే తిరిగి అవుట్ ఆఫ్ ఆటోలను ఆపుటకు, ఐదు మండలాలలోని ఇబ్రహీంపట్నం మినహా మిగిలిన నాలుగు మండలాల ఆటోలను పర్మిట్ల కాలం ముగిసాక వాటిని రెన్యూవల్ చేయకుండా చేయడం ద్వారా విజయవాడ లోకి రాకుండా చేసే విధంగా జీవో ఉన్నదన్నారు. ఆ రకంగా ఇప్పటికే నాలుగు మండలాలలో ఆటోలు, జి.కొండూరు వంటి అవుట్ అఫ్ ఆటోలు మొత్తంగా సుమారు 10 వేల ఆటోలు తుక్కుకి అమ్ముకోవడం మినహా మరోదారి లేదన్నారు. తిరిగి అప్పులు చేసి ఆటో షో రూమ్ వాళ్ళ దగ్గర కొత్తగా ఆటోలు తీసుకోవాలని, ఆలా లక్ష మంది అయినా ఆటోలు తీసుకోవచ్చని, అప్పుడు పోలీస్ వారికీ, ఆర్టీవో వారికి ట్రాఫిక్ ఇబ్బంది రాదని, అరేడు సంవత్సరాలుగా తిరుగుతున్న ఈ పదివేల ఆటోలు ఉంటేనే వారికీ ఇబ్బంది అంటున్నారన్నారు. ఇది కేవలం ఆటోలు అమ్మే షో రూమ్ వాళ్ళ కోసం మాత్రమే తెచ్చిన జీవో అందుకే అది రద్దు చేయాలని ఐదు మండలాల ఆటోలతో పాటు మిగిలిన మండలాల అవుట్ ఆఫ్ ఆటోలను కూడా నగరంలో కలపాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి, సెంట్రల్ నియోజక వర్గం శాసన సభ్యులు బొండా ఉమాకి విజ్ఞాపన పత్రాలు అందించామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నాయకులు రఫీలతో పాటు కాన్సల్టెన్సీ ఆఫీసుల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయంపై శాసన సభ్యులు బోండా ఉమా స్పందిస్తూ ముఖ్యమంతితో ఈ విషయం మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఏది ఏమైనా ఈ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఆందోళనకు చేసేందుకు సిద్ధం గానే ఉన్నామని ఐఎఫ్టీయూ యూనియన్ గౌరవధ్యక్షులు దాది శ్రీనివాసరావు తెలిపారు.

## కనీస వేతనం రూ.26,000లు చెల్లించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు, స్థానిక తాలూకా కార్యాలయం వద్ద ఉన్న అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం వద్ద సోమవారం బందరు, గూడూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అంగన్వాడీలకు కార్యకర్తలకు గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లు మెయిన్ సెంటర్ లుగా మార్చాలని, 2019 నుండి అంగన్వాడీల జీతాల పెంపు లేదని జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో 42 రోజులపాటు చారిత్రక సమ్మె నిర్వహించిన సందర్భంగా, 2024 జూలై నుండి జీతభత్యాలు పెంచుతామని హామీ ఇచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ కలలు నెరవేరుతాయని ఆశించామన్నారు. కనీస వేతనం 26,000/- రూపాయలు చెల్లించాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని, బందరు, గూడూరు మండలాల అంగన్వాడీలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాంచారమ్మ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీల జీతభత్యాలు పెరగడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ కుటుంబం నెలవారీ గడవడానికి కనీస వేతనం 30 వేల రూపాయలు ఉండాలని, తాము కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని ఎప్పటినుండో ప్రభుత్వాన్ని కోరుతున్నట్లుగా తెలిపారు. తమ ఆవేదనను అర్థం చేసుకుని కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు తక్షణం మెరుగైన జీతాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు లక్ష్మి, అంజలి, విజయశ్రీ, పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**తోట్లవల్లూరు ఫిబ్రవరి 17 మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమా దంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తోట్లవల్లూరు మండలం యాకమూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం తోట్లవల్లూరు గ్రామానికి చెందిన చీకుర్తి సురేష్ ఉయ్యూరు ఆర్టీసి డిపోలో కండక్టర్ గా పని చేస్తున్నాడు. విధి నిర్వహణ అనంతరం ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా ముందు వెళ్తున్న ఎడ్ల బండిని యాకమూరు రైస్ మిల్లు వద్ద వెనకాల నుండి ఢీకొన్నాడు. కిలారపు శివప్రసాద్ అనే వ్యక్తి ఎడ్ల బండి నిర్లక్ష్యంగా నడవడం వల్ల ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం ముందుభాగం వెనుకకు వంగిపోవడంతో వాటి మధ్య మృతుడి వృషణాలు నొక్కుకుపోయి తీవ్ర రక్తస్రావం జరగడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తోట్లవల్లూరు ఎస్సై సిహెచ్ అవినాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నేడు "కిసాన్ మేళా"ను జయప్రదం చేయండి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాలలోని వ్యవసాయ పరిశోధనా స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 9. 00 గం"కు" కిసాన్ మేళా " కార్యక్రమం జరుగనున్నట్లు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. వి సత్యప్రియ లలిత, కె.వి.కె సమన్వయకర్త డా. డి. సుధారాణి సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏ.ఆర్.ఎస్ ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ 9. 00- 10.00 గం" కు పేర్లు నమోదు కార్యక్రమం, 10.00-11.00 గం"కు క్షేత్ర సందర్శన, వ్యవసాయ ప్రదర్శన చేయబడునని, 11.00-1.30 గం"ల వరకు రైతు సదస్సు, గౌరవ అతిధుల ప్రసంగాలు, సాంకేతిక కరపత్రాలు విడుదల, ముఖ్య అతిధుల సందేశం, శాస్త్రవేత్తల సాంకేతిక సందేశాలు జరుగునని తెలిపారు. అలాగే 2. 30 - 5.00 గం" కు శాస్త్రవేత్తలు - రైతుల చర్చా గోష్టి, వ్యవసాయంపై క్విజ్ లో విజేతలుగా గెలుపొందిన వారికి గౌరవ అతిధులచే బహుమతుల ప్రధానం చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత విస్తరణ సంచాలకులు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు. డా. జి. శివనారాయణ వహిస్తారన్నారు. ముఖ్య అతిథిగా ఉపకులపతి, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు డా. ఆర్. శారద జయలక్ష్మిదేవి పాల్గొంటారని, విశిష్ట అతిథి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ డీ. కే. బాలాజీ ఐ. ఏ. ఎస్., పాల్గొంటారని, గౌరవ అతిథులు సంయుక్త కలెక్టర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గీతాంజలి శర్మ, పరిశోధన సంచాలకులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు డా. పి. వి. సత్యనారాయణ పాల్గొంటారని తెలిపారు. ఆహ్వానించువారు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి, వ్యవసాయ పరిశోధన స్థానం, డా. వి. సత్య ప్రియ లలిత, కె వి కె సమన్వయకర్త డా. సుధారాణి, పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం, గుంటూరు, ఎన్.వి.వి.ఎస్. దుర్గాప్రసాద్ ఆహ్వానించ నున్నట్లు ఆమె తెలిపారు. రైతులు విరివిగా పాల్గొని తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకుని, వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. మంజువాణి, డా. నవీన్, డా, రేవతి, డా. వెంకటలక్ష్మి డా, యశ్వంత్, డా. కృష్ణవేణి డా. పద్మావతి, డా. లహరి, తదితరులు పాల్గొన్నారు.

## హీల్ సంస్థ సేవలు అభినందనీయం



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** వందలాది మంది ఇబ్బందులలో వున్న చిన్నారులకు ఉచిత విద్య, వసతి కల్పించడంతో పాటు, అంధ విద్యార్థులకు సాధారణ విద్య, బ్రెయిలీ లిపి, కంప్యూటర్ విద్య, సంగీత శిక్షణలందించడమే కాక,పుట్టుకతో గానీ, ప్రమాదం వలన గానీ, అంగవైకల్యం పొందిన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందచేయడం ద్వారా,సమాజంలోని అట్టడుగు స్థాయి పేదలను స్వయం శక్తి గలవారిగా చేయుటకు కృషి చేస్తున్న హీల్ సంస్థ సేవలు అభినందనీయమని ఈనాడు చీఫ్ ఎడిటర్ మానుకొండ నాగేశ్వరావు అన్నారు. హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్ డెబ్బై ఐదవ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన హీల్ దినోత్సవ వేడుక లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొమ్మిది మంది దివ్యాంగులకు గాను పది కృత్రిమ కాళ్ళకు ఆర్థిక సహాయం అందించిన అమెరికా కు చెందిన కేమిశెట్టి కరుణాకర్, విశ్రాంత ఉపాధ్యాయని లాగిశెట్టి ద్రాక్షాయనిలను అయన అభినందించారు. గుంటూరు, భద్రాచలం, తోటపల్లికి చెందిన హీల్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు పతకాలను, ప్రశంసాపత్రాలను అందచేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మిర్యాలగూడ కు చెందిన పల్లావేణు, ఖమ్మంకు చెందిన పి భరత్, పి శివ సాయి, గుంటూరు జిల్లా చెరుకుపల్లికి చెందిన ఎం రిషిత, పి మనోజ్ ఆదిత్య, హైదరాబాద్ కు చెందిన వి వెంకటేష్, ఒంగోలు కు చెందిన జి రాంబాబు, మండవల్లి కి చెందిన కె హేమలత, విజయవాడ కు చెందిన మహమ్మద్ రియాజ్ లకు కృత్రిమ కాళ్ళను అమర్చారు. ఈ కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, డా. ఉషా, డా. చంద్రమోహన్, హీల్ కార్యదర్శి టి. లక్ష్మి, క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, హీల్ డైరెక్టర్లు టి. భాస్కర్, రంగప్రసాద్, బాలాజీ, వై. ఏ. చౌదరి,రంగప్రసాద్, ప్రముఖ సంఘ సేవకులు కాకర్ల శంకర రావు, సి. ఈ. ఓ. కూరపాటి అజయ్ కుమార్, సి. ఓ. ఓ నున్న అజయ్ పెద్ద సంఖ్య లో అధికార, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను తనికి చేసిన డాక్టర్ ప్రేమ్ చంద్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారము డీ ఐ ఒ డాక్టర్ ప్రేమ్ చెందు చిన్న పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికముగా తనిఖీ చేశారు. రికార్డ్స్, స్టోర్ రూమ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లాస్య హరిత,వైద్య సిబ్బంది పరమేశ్వరరావు రాంబాబు, రమేష్, భారతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రతిష్టామహోత్సవాలు ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పాగోలులోని కైవల్యాశ్రమ చలాచలబోధోపదేశ మందిర ప్రాంగణంలో శ్రీ సాక్షి గణపతి, దత్తాత్రేయ, వ్యాస, శ్రీకృష్ణ, జగద్గురు ఆదిశంకర సహిత పరివార దేవతా సహిత పంచముఖాంజనేయ, గరుత్మంతాది క్షేత్రపాలక సహిత కమలాత్మికా సహిత అచలేశ్వర పంచాయతన ప్రతిష్టా మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. విద్యాసాగర్ గురూజీ పర్యవేక్షణలో డా.వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని, వడ్లమాని కేదారశర్మల నేతృత్వంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం గోపూజ, విఘ్నేశ్వరపూజ, ప్రతిష్టా సంకల్పం, సప్తస్థల మాతృకాపూజ, సప్తఘృతమాతృకాపూజ, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, అంకురారోపణ, దశమహావిద్యా మూలమంత్ర జపములు, సాయంత్రం యోగిని, వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతోభద్ర మండల ఆవాహన, వాస్తు హోమం, అగ్నిమధనం, శ్రీచక్ర నవావరణార్చన తదితర పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ట్రస్టీ మేకా బంగారుబాబు, వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపతులు పూజా కార్యక్రమాలు జరిపారు. మేనేజింగ్ ట్రస్టీ చాపరా గాంధీప్రసాద్, ట్రస్టీ మేకా బంగారుబాబులు ప్రతిష్టామహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# ఘనంగా లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్ ప్రారంభోత్సవం









**హాజరైన తంగిరాల, నెట్టెం, సామినేని, గొట్టిపాటి**

**అందుబాటు ధరలలో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం**

**విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్స**

**ఎల్లప్పుడు ప్రముఖ వైద్యుల పర్యవేక్షణ**

**ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టెన్సీ**

**నందిగామ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చందర్లపాడు రోడ్డు లోని నేహ్రు నగర్ కెవిఆర్ కళాశాల ఎదురుగా సోమవారం నాడు లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్, స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు మన్నె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, యన్టీ ఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అందుబాటు ధరలలో అందరికీ మెరుగైన వైద్య సేవ అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామన్నారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు విజయవాడ వెళ్లే అవసరం లేకుండా అన్ని రకముల వైద్యము అందిస్తున్నట్లు తెలిపారు. స్పెషలిస్ట్ కన్సల్టేషన్ అవైలబుల్, ఈసీజీ, టూడిఏకో, టీఎంటి, స్పెషలైజేడ్ హార్మోన్స్, థైరాయిడ్ ప్రొఫైల్ గంటలోనే రిపోర్ట్ ఇవ్వబడును, క్యాన్సర్ మార్కర్స్, కార్డియాక్ ఇన్ఫిలిటీ హార్మోన్స్మార్కాస్, ఇన్ఫినిటీ హార్మోన్స్,ఇన్ఫెక్టిలిటీ హార్మోన్స్ ప్రత్యేక వైద్యం నిర్వహించ బడును.కీళ్లవాతము వైద్య నిపుణులు డాక్టర్ కొడాలి రమ్యశ్రీ ఎంబిబిఎస్ డిఎన్బి డిఆర్ఎన్బి రుమటాలజిస్ట్ కీళ్లవాతం కీళ్ల వాపులు, కండరాల వాపులు మొదలగు వ్యాధులకు ప్రత్యేక వైద్యురాలు ప్రతి మంగళవారము లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్లో అందుబాటులో ఉంటారు. ప్రారంభోత్సవ సందర్భంగా.డాక్టర్ కొడాలి రమ్యశ్రీ, డాక్టర్ తాతినేని సందీప్, డాక్టర్ కొల్లి శివనాగ్ కిరణ్ లు ఉచిత కన్సల్టెన్సీ నిర్వహించారు. డాక్టర్ తాతినేని సందీప్ ఎండి పలమనాలజీ ఊపిరి తిత్తుల వైద్య నిపుణులు ఒంటి మీద దద్దుర్లు ఎలర్జీ నిద్రలేమి తనము ఆయాసము ఉపసము మొదలగు వ్యాధులకు ప్రత్యేక వైద్యులు వారి యొక్క ప్రత్యేక వైద్య సలహాలను ఈరోజు ఉదయము ఎనిమిది నుండి రెండు గంటల వరకు ఉచితంగా అందిస్తారు. డాక్టర్ కొల్లి వెంకట శివ కిరణ్ ఎంబిబిఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ అవైలబుల్ అండ్ కాల్ 24 అవర్స్ ఎట్ లైఫ్ లైన్ డయాగ్నొస్టిక్స్ అండ్ స్పెషాలిటీ క్లినిక్స్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు క్లినిక్ సేవలను వినియోగించుకోవాలని మన్నె వెంకట సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, పలువురు డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్కినేని నాగేశ్వరావు పార్క్ని అందుబాటులోకి తీసుకురండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** 10వ డివిజన్, పటమటలో నూతనంగా ఏర్పాటుచేసిన అక్కినేని నాగేశ్వరరావు పార్కును త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా పటమట, పంట కాలువ రోడ్, బెంజ్ సర్కిల్, ఈనాడు ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పటమటలలో దాదాపు 50 సెంట్లు విస్తీర్ణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్కినేని నాగేశ్వరరావు పార్కులో, కాలుష్యాన్ని తగ్గించే విధంగా కనులు విందులు చేసే వివిధ రకాల మొక్కలతోపాటు పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ సౌకర్యాలతో ఆహ్లాద భరితంగా ఉంటుందని తెలిపారు. ఇంకాను ఏమన్నా పనులు ఉన్నచో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బెంజ్ సర్కిల్, ఈనాడు, పటమట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. పంట కాలువ రోడ్లో, మాన్ హోల్ తెరిచి ఉండటం చూసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, వెంటనే మాన్ హోల్ ను మూసేయాలని అధికారులను ఆదేశించారు. డ్రైన్ లను పరిశీలించి ఫ్లోటింగ్ గార్బేజ్ ను, ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని అధికారం ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్) పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## దాసాంజనేయస్వామి వారి
## ఆలయ పునః ప్రతిష్ఠా ఉత్సవాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** శ్రీ కార్యసిద్ధి దాసాంజనేయస్వామి వారి ఆలయ పునః ప్రతిష్ఠా ఉత్సవాలు, పవిత్రోత్సవాలు నిర్వహించు కుంటున్నామని చల్లపల్లి వెంకట సుబ్రహ్మణ్యశర్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆలయానికి ఎంతో ప్రాచీనమైన చరిత్ర కలదని, అందువలన ఈనాటి ఈ కార్యక్రమం మరింత ప్రాముఖ్యం సంతరించుకుందన్నారు. సుమారు 55 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లోటస్ ఐదు సెక్టార్లు స్థలంలో, దాదాపు 1938 వ సంవత్సరం నుండీ ఆంధ్ర సిమెంట్ ఫాక్టరీ ఉండేదన్నారు. ఆ ఫాక్టరీలో అప్పటినుండీ నిత్య పూజలందుకుంటూ ఉన్న ఈ స్వామివారిని లోటస్ వెంచర్ కి ముఖ్య కారకులైన సుబ్బరాజు ఈ ప్రక్కనే ఉన్న తాత్కాలిక వసతి లోకి తరలించారన్నారు. తదుపరి మొత్తం ఐదు సెక్టరుల లోని భక్తులైన వారంతా కలిసి ఎదురుగా ఉన్న దివ్యమైన మరియు భవ్య ప్రాంగణంలో పునః ప్రతిష్ఠ చేసుకున్న కార్యసిద్ధి దాసాంజనేయ స్వామి వారి మహిమలు చాటడానికి మానవమాత్రులకు సాధ్యం కాదన్నారు. మహిమాన్వితమైన స్వామివారి వైభవం గురించి "శ్రీ కార్యసిద్ధి హనుమ" అని ఒక పుస్తకం కూడా వెలువరించుకోవడం జరిగిందన్నారు. ఈనాడు కార్యసిద్ధి దాంజనేయస్వామి వారి వైభవానికి చిహ్నంగా ఒక "శిలా ఫలకం" ఆవిష్కరించుకుంటున్నామన్నారు.

# పట్టభద్రులంతా ఈ నెల 27న వారి ఓటు హక్కును వినియోగించుకోవాలి

**వచ్చే 5 ఏళ్లలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం : టీడీపీ నాయకులకు గద్దె క్రాంతి కుమార్**







**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** పట్టభద్రులంతా ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పనిసరిగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని టీడీపీ నాయకులకు గద్దె క్రాంతి కుమార్ కోరారు. సోమవారం ఉదయం 4వ డివిజన్ వెటర్నరీ కాలనీ పార్కు, ఎల్.ఐ.సి కాలనీ నెల్సన్ మండేలా పార్కులలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ గద్దె క్రాంతికుమార్ స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రతి ఒక్కరిని కలిసి ఓటు వేసే విధానాన్ని వివరిస్తూ వారి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరు పక్కన ఒకటి అంకెను వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయబోతున్నామని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో నిరుద్యోగ యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించినట్లుగానే శాసనమండలి లోను మెజార్టీ ఉండేలా కూటమి బలపరిచిన ఎమ్మెల్సీలను గెలిపించుకొని పెద్దల సభలో కూటమి బలం పెంచాలని అన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ విద్యావంతుడు, న్యాయవాది కాబట్టి పట్టభద్రుల సమస్యలపై అవగాహన కలవారని అటువంటి వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో పట్టభద్రుల తరుపున పోరాటం చేయడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ఒప్పించి సమస్యలు పరిష్కరించగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, జాస్తి కృష్ణారావు, దాసరి గాబ్రియేలు, స్వర్ణ ఆంజనేయులు, సాంబిరెడ్డి, శ్రీనివాస్, దండమూడి సన్నిధి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.


18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999